# కథావేదిక


**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం**

"ఆంటీ! ఆంటీ! చెన్న బట్టలబ్బాయి వచ్చాడట. అమ్మ నిన్ను చటుక్కున వచ్చి వెళ్లమంది అలాగని చెప్పమంది" మొన్న పండుగకి చేసిన అరిసెలు కాబోలు తింటూ చెప్పింది ఆదిలక్ష్మి పిన్ని కూతురు.

"చెన్న కాదు, చెన్నై అనాలి. ఏదీ మళ్లీ చెప్పు!సరే ఈ కబురు చెప్పడానికి ఆ స్వీటు లంచంగా అడిగావా? అయినా మొన్నే కదా పండక్కిన కొన్నాం వద్దు. ఎక్కడి పనులు అక్కడే ఉన్నాయి. ఇప్పుడు వద్దని చెప్పు!" వంటిల్లు సర్దుకుంటూ అంది సరసు.

# హౌస్‌వైఫ్

-జి.పద్మావతి



"ఇలాగే అంటావని కూడా అమ్మ చెప్పింది! తనకోసం ఒక్కసారి వచ్చి వెళ్ళమంది" అని చెప్పి తుర్రుమంది ఆ పిల్ల.

'ఇదో గడుగ్గాయ్! తన మాటే గానీ చెప్పినా వినదు' అనుకుంటూ చీర కుచ్చిళ్ళు సర్దుకుని అన్నీ మూతలు పెట్టుకుని వంటిల్లు తలుపు వేసి "అత్తమ్మా.. ఇప్పుడే వస్తాను" అని బయలుదేరింది సరసు.

ఆవిడ విష్ణు పారాయణంలో ఉంది విందో లేదో అని వీధి తలుపు దగ్గర కేసి రెండిళ్ళవతల ఉన్న ఆదిలక్ష్మి ఇంటికి వెళ్ళింది. వెళ్లడం, గంట తర్వాత చిర్రుబుర్రులాడుతూ వచ్చేసింది కూడా.


* * *

"ఏవిటే! ప్రొద్దున్నుండి చూస్తున్నాను అలా కోపంగా సణిగేసుకుంటున్నావు. ఏం జరిగింది?" కళ్లజోడు కళ్లమీదికి తోసుకుంటూ అడిగింది సరసు అత్తగారు.



## షాక్

అటు సినిమాల్లోనూ ఇటు వ్యాపారప్రకటనల్లోనూ భారీగా సంపాదిస్తున్న తారలకు ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంట్ షాకిచ్చింది. అదేమంటే అదనపు ఆదాయం కూడా ఈ పరిధిలోకి వస్తుందని, వాటి వివరాలు వెంటనే తెలియజేయమని స్నేహతోపాటు మరికొందరికి నోటీసులు ఇవ్వడంతో తారలంతా ఖంగుతింటున్నారు. పోనీలే మొత్తం వివరాలు చెబుదామన్నా ఎంత టాక్స్ పడుతుందో, వచ్చినదాంట్లో ఎంత మిగులుతుందో అర్థం కావడంలేదని తారలు వాపోతున్నారు.




"ఏమీ జరగలేదు. పనిలేక ఖాళీ ఎక్కువైపోయి ప్రతి వాళ్ళూ ఇదేమాట. నాకూ వద్దు...ఈ యాతనలు, నేనూ ఏదైనా ఉద్యోగం చూసుకుంటాను. రెండు డిగ్రీలున్నాయి. నెలకి వెయ్యి రూపాయలు తెచ్చుకున్నా "సంపాదించేస్తుంది! పాపం!" అంటారు. ఇంట్లో ఖాళీగా ఉన్నాను కదా నేను అందుకే ఈ సణుగుడు. బయటికెళ్ళి అలసిపోతోంది అంటారు ఉద్యోగం చేస్తే. ప్రొద్దున్న మీ అబ్బాయీ అలాగే అన్నారు" అని సణుగుతూనే గబగబా బట్టలుతికేస్తోంది సరసు. పని ఆలస్యమయిందన్న కంగారు ఆమెలో స్పష్టంగా కనపడుతోంది.

"ఒసేవ్! సరసూ అలా బాదేయకే బండకేసి. చినిగిపోతుంది. నాకెంతో ఇష్టమైన చీర అది. నెమ్మదిగా ఉతుకు. ఇప్పుడేం పారిపోతుంది. పిల్లలు వచ్చే వేళ వరకూ ఖాళీనే కదా!" అని గబుక్కున అనేసి నాలిక్కరుచుకుంది ఆవిడ.

'వామ్మో! అగ్నికి ఆజ్యం పోసినట్లున్నాను' అనుకుంది మనసులో తనని తానే తిట్టుకుంటూ.

"చూశారా...చూశారా! మీకు కూడా లోకువైపోయాను" అని "ప్రొద్దున్న టీవీలో కూడా మీరు ఏం చేయరా? హౌస్‌వైఫా..ఖాళీనే అన్నమాట" అనంది ఆ యాంకర్ తిప్పుకుంటూనూ. ఏదైనా ప్రోగ్రాం చూస్తే రేపు మధ్యాహ్నం మళ్లీ వస్తుంది నువ్వు ఖాళీయేగా అప్పుడు చూడు అంటారు. ఈ పనికి విలువే లేదు" అని విసుక్కుంటూనే బట్టలు దాబా మీద ఆరబెట్టి ఇల్లంతా సర్ది అత్తమామలిద్దరికీ టేబుల్ మీద భోజనం సర్ది చంటిగాడికి క్యారియర్ తీసుకుని "వస్తానత్తమ్మా" అని చెప్పి విసురుగా వెళ్లిపోయింది.

లైబ్రరీ నుండి తిరిగి వస్తూ విసురుగా వెళ్తున్న కోడల్ని చూసి "ఏమయింది! నువ్వు ఏమైనా అన్నావా? అంత కోపంగా ఉంది సరస్వతి"

సమయానికి ఎవరికి ఏం కావాలో చూసుకుంటూ ఓపిగ్గా పనులు చక్కబెడుతుందనీ, పెద్దవాళ్లంటే గౌరవంగా ఉంటుందని సరస్వతి అంటే మహా అభిమానం ఆయనకి.

"ఎప్పుడూ ఉన్నదేగా. ఖాళీ అంటే కోపం దానికి!"

"అవును ఖాళీగా ఎక్కడుంది. ఐదుగంటలకల్లా లేచి ఇంత మందికి వండి పెడుతుంది. ఇంటిచాకిరీ...ఎందుకన్నావు?"

"ఆమె పనికి వెలకట్టలేం. షీ ఈజ్ లైక్ ఎ మెషీన్ యూనో!" అన్నారు ఆమెను మధ్యలోనే ఆపేస్తూ.

"నాతో వాదన దేనికి నేనూ అనలేదు. ప్రొద్దున్న ఆదిలక్ష్మి ఇంటికి వెళ్లింది ఏమైందో తెలియదు"

"ఇంకేం అలా చెప్పు. ఆదిలక్ష్మినిలా పిలువ్! ఏమైందో కనుక్కుంటాను" అని కుర్చీ గుమ్మందాకా లాక్కుని కూర్చున్నారు సరసు మావగారు.

భర్త మాట మీద ఆమెను పిలవడానికి బయటికెళ్ళింది. అక్కడ పిల్లలుంటే కబురు పంపింది.

* * *

సరసు, ఆదిలక్ష్మి దగ్గర చుట్టాలు. సరసు తండ్రికి వ్యాపారం బాగా నష్టం వచ్చి కూతురి పెళ్లి ఎలాగా? అని బెంగపెట్టుకుని దిగులుతో మంచం పట్టారు. పనిపాట్లు వచ్చిన పిల్ల, అందర్నీ చూసుకుంటుందని అబ్బాయికి ప్రైవేట్ ఫ్యాక్టరీలో ఉద్యోగాయే, మంచివాళ్ళు తనకూ తెలిసినవాళ్లని దగ్గరుండి సంబంధం కుదిర్చింది ఆదిలక్ష్మి.

సరస్వతి, ఆదిలక్ష్మి ఒకే వయస్సు వాళ్లయినా ఆమె సరసుకి పిన్ని వరస అవుతుంది.

కొంచెం ఉన్నవాళ్ళు. పనివాళ్లతో కాలుమీద కాలువేసుకుని కూర్చుని పనిచేయించుకుంటుంది.

టీవీ చూడడం, ఖాళీటైంలో బజారుకెళ్లడం ఆమె అలవాట్లు.

ఇక సరసు విషయానికొస్తే అమెరికాలో ఉన్న ఆడపడుచుగారి ఇద్దరు

పిల్లలు, సరసు పిల్లలిద్దరూ, అత్తగారూ, మావగారూ కాక ప్రక్క ఊళ్ళోనే టీచర్లుగా ఉద్యోగం చేస్తూ పిల్లల చదువుకోసం ఇక్కడే ఉంటున్న మరిది, తోటికోడలు, వాళ్ళపిల్లలు. ఇంత కుటుంబానికి ఆమే పెద్ద. కీళ్లనొప్పులు, గుండెజబ్బుతో బాధపడ్తున్న అత్తగారికి, రిటైరైన మావగారికి విసుక్కోకుండా చేసిపెడుతుంది.

కానీ కట్నం అడగకుండా ఆపదలో ఉన్న తండ్రిని అదుకున్నారని అత్తమావలంటే చాలా అభిమానం, గౌరవం ఆమెకు. కూతురికంటా ప్రేమగా చూసుకుంటారని వాళ్లకి ఏమాత్రం లోటు రానియ్యదు సరస్వతి.

గేటు చప్పుడైతే అటు చూసి "రావే అమ్మాయి లోపల కూర్చో" అనంది సరసు అత్తగారు ఆదిలక్ష్మిని.

"సరసు లేదా?...మీరిద్దరే కూర్చున్నారు" అంటూ కూర్చుంది ఆదిలక్ష్మి.

"అదే నిన్నడుగుదామని పిలిపించాను"

"అయ్యో! నాకేం తెలుసు...నాకేం చెప్పలేదు" అంది ఆదిలక్ష్మి.

"కంగారుపడకమ్మాయ్! ఎక్కడికెళ్లిందో మాకు తెలుసు గానీ మీ ఇంట్లో ఏం జరిగిందో చెబుతావని నేనే పిలవమన్నాను" అన్నారు సరసు మావగారు.

"లేదన్నయ్యా! ఎప్పటిలాగే బట్టలబ్బాయి మూట విప్పి ఒక్కొక్క చీర తీశాడా. అందులో లెమన్ యెల్లో మీద పింక్ జరీ..." తన పంథాలో చెబుతోంది.

"టీవీ సీరియల్లా చెప్పకు....మామూలుగా చెప్పు"

"ఆ చీర బావుంది కానీ నా దగ్గర డబ్బుల్లేవు. ఇప్పుడు తీసుకోను. ఇంట్లో చాలా పనుంది వస్తాను అని వచ్చేసిందంతే!"

"దీనికే గంట పట్టిందా? ఏవిటే?!" అంది సరసు అత్తగారు.

"ఎందుకూ ఎప్పుడూ పనీ పనీ అంటావు. మీతోటి కోడలు, అమెరికాలో ఆడబిడ్డ, ఉద్యోగాలు చేస్తున్నారు. పనిపిల్లని పెట్టుకుని నువ్వు ఉద్యోగం చూసుకో!అని అన్నాను" అంటూ నీళ్లు నములుతూ ఆపేసింది.

"తర్వాత..."గట్టిగా అడిగారు సరసు మావగారు.

"మా ప్రక్కనావిడ "పిల్లలెల్లాక ఖాళీయేగా ఎంత వండినా అదేవంటా. నీకు చేయడం చాతగాదు. నేను రెండు నిముషాల్లో చేసేస్తాను" అనంది.

"పైగా వాళ్లాయన కూడా ప్రొద్దున్న "మేం వెళ్లాక ఖాళీయేగా!" అన్నాట్ట. అని నాదగ్గర బాధపడింది. అందుకని ఉద్యోగం చూసుకో నీకూ చేతిలో డబ్బులుంటాయి అని చెప్పాను" అని చెప్పి గబగబా వెళ్లిపోయింది.

సరసు అత్తగారు విని టీవీ చూడ్డానికని లోపలికి వెళ్ళిపోయింది.

అంతా విన్న మావగారికి ఒక్కటి అర్థం అయ్యింది.

సరస్వతి బాధపడేది ఒకటి తన పనికి విలువలేదన్నందుకు, రెండు అందరిలా ఉద్యోగస్థుల్లా చేతిలో డబ్బుండట్లేదు. ఆలోచించాలి నాకూ తట్టలేదు. అని లోపల్లోపల మనసులో ఆలోచించుకుని ఒక నిర్ణయానికి వచ్చినవాడిలా తలపంకించుకున్నాడు.

* * *

"మావయ్యా నాకూ ఉద్యోగం దొరికింది" ఎంతో సంబరంగా చెప్పింది సరసు భోజనాల టైంలో.

"అవునా? అంత తొందరగానా? ఉద్యోగాలు ఏమైనా మార్కెట్‌లో అమ్ముతున్నారా? అవునులే కాలం మారింది ప్రైవేట్ రంగం పెరిగింది కదా? సరే ఎక్కడమ్మా?!" నిదానంగా అడిగారాయన.

"మన చంటిగాడు చదివే స్కూలులోనే. మేడమ్‌ని అడిగాను వాళ్ల సైన్స్ టీచర్ డెలివరీకని లీవ్ పెట్టిందంట. మనవాడికి బాగా మార్కులొస్తున్నాయి కదా ట్యూషనా అని అడిగారు. లేదు నేనే చెబుతున్నాను అని చెబితే చిన్న ఇంటర్వ్యూ చేసి ఈ జాబ్ ఇచ్చారు. నెలకి పదిహేనువందలు" కనుబొమ్మలెగరేస్తూ చెప్పింది.

'నీకెందుకు ఇప్పుడు?' అనబోయి ఇద్దరూ ఊరుకున్నారు వినేలా లేదని. ఇంతకుముందు రెండుమూడుసార్లు ఉత్సాహపడింది కానీ కార్యరూపంలో పెట్టలేదు.

ఇప్పుడు చెప్పినా కోపగించుకుంటుంది. ఆ కొంచెం డబ్బు కోసం ఒళ్ళు గుల్లచేసుకోవాలేమో ఇది!

"అత్తమ్మా మీకేమైనా ఖర్చులకి అవసరమైతే డబ్బుకేం చేసేవారు?" సాయంత్రానికి కూరలు తరుక్కుంటూ అడిగింది సరసు.

"మాకీ భేషజాలు లేవే తల్లీ! పండక్కి మానాన్న చీరపెట్టేవాడు. మీ మావయ్య అన్నీ తెచ్చి పడేస్తారు. చీరలూ ఆయనే కొనేవారు. తీసుకెళ్లినా సినిమాకి ఎప్పుడో ఒకటి. ఇహ నాకేం ఉంటాయి ఖర్చులు. ఎవరికైనా ఇవ్వాల్సి వస్తే అడిగి ఇచ్చేదాన్ని"

"అడగడానికి ఇష్టం లేకపోతే? అందుకే నాకూ డబ్బుండేలా ఉద్యోగం చేస్తున్నాను. తప్పకుండా చేస్తాను" అనంది.

## కుక్కని కరిచిన మనిషి

కెనడాలో విక్టోరియాలో ఒక నేరస్తుడ్ని పట్టుకోడానికి పోలీసులు తమ కుక్కతో వెంటపడ్డారు. వాళ్ల నుంచి తప్పించుకోడానికి అతగాడు పోలీసు కుక్కని గట్టిగా కరిచాడుట. ఆ కుక్కని కాపాడుకునే హడావిడిలో పోలీసులుండగా అతను తప్పించుకుని పారిపోయాడు.


## భయపెడ్తున్న మధుమేహం

ప్రపంచవ్యాప్తంగా మధుమేహరోగులు పెరిగిపోతున్న సంగతి తెలిసిందే. 2030నాటికి ప్రపంచం మొత్తం మీద 60శాతం మంది రోగులు పెరగవచ్చని అంచనా. కానీ కెనడాలో గత పదేళ్లల్లో 69శాతం మంది పెరిగిపోయి అప్పుడే వైద్య నిపుణులకి పెద్ద సమస్యని తెచ్చిపెట్టారుట.

## వైకా అంతరిక్ష యాత్ర

భూమిచుట్టూ అంతరిక్షనౌకలో తిరిగి వచ్చిన వైకా మాస్కోలోని వీధి కుక్కట. విపరీతమైన వాతావరణ పరిస్థితులకి వీధి కుక్కలు తట్టుకోగలవనే దాన్ని ఎన్నుకుని అక్కడికి పంపించామన్నారు శాస్త్రజ్ఞులు. మనస్తత్వంలో సాధుజంతువని శుభ్రత విషయాల్లో నీట్‌గా ఉంటుందని ఓ ఆడకుక్కని ఇందుకోసం ఎంచుకున్నారు.

-విమలారామం



"ఇంటివనికి నెలకి నాలుగువేల పైనే విలువ కట్టారమ్మా కోర్టువాళ్లు ఆమధ్య. ఆలెక్కన నీకు మేం పదివేలు ఇవ్వాల్సి ఉంటుంది" సరసు మావగారు నచ్చచెప్పడానికన్నట్లు అన్నారు.

"అప్పుడది నర్సింగ్ అవుతుంది మావయ్యా. ఏదైనా చేయలేకపోతే డబ్బి స్తున్నాం కదా అని అనిపించుకోవాల్సి ఉంటుంది. భర్త కూడా అనొచ్చు. బంధువులూ అంటారు. కుటుంబానికి తల్లిచేసే పని వెలకట్టలేనిది. అలా అంటే తల్లిపాలకి వెలకట్టినట్లే! అందుకే నేనూ సొంతంగా సంపాదించుకుంటాను" నిశ్చయంగా అంది.

★ ★ ★

రోజూ ఐదుగంటలకల్లా లేచే సరస్వతి అర్ధగంట ముందే లేచి వంట చేసి ఎవరి క్యారియర్ వాళ్లకి సర్దేసింది.

తోటికోడలికి టిఫిన్ పన్లు అప్పచెప్పి రెడీ అయిపోయి అత్తమావలకి టేబుల్ మీద భోజనం సర్దేసి అప్పగింతలు పెట్టి చంటిగాడి ఆటోలోనే స్కూలు కెళ్లిపోయింది.

ఆటోలో గుర్తువచ్చింది.

ఆయనకి కాచిన నీళ్ళు బాటిల్లో పోయలేదు. మావయ్యకి అంబలి కాచి పెట్టలేదు. ఎలా?

ఇవ్వాల్టికెలాగో సర్దుకుంటారులే!

పాపం అత్తమ్మకి మోకాళ్ళనొప్పులు చేయగలరో లేదో...ఏవో ఆలోచ నలు...ఇల్లే గుర్తుకువస్తోంది.

"అమ్మా స్కూలు వచ్చింది" చంటిగాడి పిలుపుతో ఈలోకంలోకి వచ్చింది.

'ఆవేశపడిపోయి వచ్చేసాను గానీ చేయగలనా?' మొదటిసారి బేలగా అయిపోయిందామె మనసు. అయినా డబ్బు సంపాందించాలన్న కోరిక బలంగా ఉండి ముందుకెళ్లింది. మేడమ్ తెమ్మన్న సర్టిఫికెట్స్ ఫైలు చూసు కుంటూ ఆవిడ కందిచ్చింది.

"ఆర్యూ.. మిసెస్ సరస్వతీరావ్?"

"అవును!" అనబోయి 'న్నో...న్నో' అనుకుని "యస్ మేడమ్" అంది.

యస్ అయామ్... పేరు మర్చిపోయాను అనుకుంది. అస్సలు తెలుగు మాట్లాడకూడదన్న ఆవిడ కండిషన్‌లో పడి టెన్షన్ పడిపోయింది. మేడమ్ అన్నీ చూసి ఆయాని పిలిచి క్లాసులు చూపించమంది.

"గుడ్‌మాణింగ్ న్యూ మేడమ్!" అన్నారు పిల్లలు.

ముద్దుముద్దుగా ముత్యాల్లా ఉన్నారు పిల్లలు. తనకూతురు గుర్తువచ్చింది సరసుకి 'పాపం ఇవ్వాళ జడలు వేయలేదు వాళ్ల మిస్ తిట్టారేమో!. ఊరికే బ్యాండ్ పెట్టేశాను. స్ట్రిక్ట్ స్కూల్..ప్స్.

"ఇదేనండీ క్లాస్ రూమ్ ఇక నేవెళ్తాను" ఆయా మాటలకి ఈలోకంలోకి వచ్చేసరికి పిల్లలు చుట్టూ మూగేశారు.

టెన్షన్ తగ్గడానికి వాళ్లతో సరదాగా పరిచయాలు మొదలుపెట్టి వర్క్ ఇచ్చి ఛైర్‌లో కూర్చుంటే కలల సౌధానికి తను రెండు మెట్లు దూరాన ఉన్నట్లనిపిం చింది ఆమెకు.

ప్రతీక్లాసులో పిల్లలు లాంగ్వేజీ చాలా ఫ్రీగా మాట్లాడేస్తున్నారు. తనెందుకు ఇంగ్లీషు ధారాళంగా మాట్లాడలేకపోతోంది. ప్రతీక్లాసులో ఫస్ట్ వచ్చిన సరస్వ తేనా నేను?

పెద్ద ఉద్యోగం చేయాలని చిన్నప్పుడు ఆశపడిన నేనేనా? ఇంట్లోనే ఉండి స్పోకెన్ ఇంగ్లీష్ మర్చిపోయానా?

ఈ ఆలోచనలతోనే క్లాసులు చెప్పినే చిన్నపిల్లలే కాబట్టి మేనేజ్ చేస్తూ రెండురోజులు గడిపింది.

లంచ్ అవర్లో ఇల్లు గుర్తుకొచ్చి ఫోన్ చేసి మాట్లాడి చెప్పాలనుకున్నవి చెప్పేది అత్తగారితో.

ఇవ్వాళ బట్టలకి పనమ్మాయి రాలేదట వెళ్లి ఆరేయాలి. రేపు పిల్లలకి యూనిఫామ్స్ ఉండవు.

స్కూల్లో ఊరుకోరు.

పదినిముషాల్లో బయలుదేరతాం అనగా ఆయా వచ్చి "మేడమ్‌గారు టెస్ట్ క్లాసు స్టడీ అవర్స్‌కి వెళ్లమని చెప్పారండీ. ఇంటికి ఎనిమిదిన్నరకి వెళ్లమ న్నారు" అనంది.

కాదన్లేక క్లాసుకెళ్లింది. "అప్పాయింట్‌మెంట్ రోజు ఇది చెప్పలేదే?" ఆయానడిగింది సరసు.

"లేదండీ సెప్పరండి. ఉన్న టీచర్లందరికీ వారానికి రెండుక్లాసులు పెడ తారు. రేపూ మీరేనట. ఇంకో ఆవిడ సెలవు పెట్టారట" అని చెప్పి వెళ్లిపో యింది.

ఇంటికెళ్లేసరికి రాత్రి తొమ్మిదయింది. తోటి కోడలే హోంవర్క్స్ చేయిం

## హోలీ జరగని ఊరు

హర్యానాలో రొహతక్ జిల్లా ఖర్వాడ్ గ్రామంలో హోలీ పండుగ జరు పుకోరుట. ఒకానొకప్పుడు ఆ ఊళ్ళో హోలీ దహనంతో పాటూ ఎద్దుల కుస్తీ పోటీలు కూడా ఘనంగా జరిగేవి. 250ఏళ్లప్పుడు ఓ వైపు హోలీ దహనం జరుగుతుండగా కుస్తీ పోటీలో విజృంభించిన రెండు ఎద్దులు ప్రమాదవశాత్తూ ఆ మంటల్లో పడి ఘోరంగా చనిపోయాయిట. అది ఊరి



వాళ్లనెంతగా కలిచివేసిందంటే అప్పట్నించి హోలీ పండుగ జరపడం మానేశారు. అదొక దుశ్శకునంగా భావించి ఊళ్ళో మళ్ళీ దూడ పుట్టాకనే హోలీని జరపాలనుకున్నారు. అదేం శాపమో ఎన్ని తారలు మారినా ఈ 250 ఏళ్ళల్లో ఆ ఊళ్లోని ఆవులకి దూడలు పుట్టడం లేదుట. ఒక్క దూడ నైనా పుట్టించమని నిత్యం వాళ్ళు దైవప్రార్థనలు చేస్తుంటారుట.

## మాజీ భార్యకి పరిహారం

మలేషియాలో ఒకతను 44ఏళ్ల ప్రియురాలి మోహంలో పడడంతో అతని భార్యకి విడాకులు ఇప్పించిన కోర్టు ఆ ప్రియురాలు అతని మాజీ భార్యకి పదివేల రింగిట్‌ల పరిహారం చెల్లించాలని కూడా తీర్పు చెప్పింది.

-విమలారామం

చిందంట.

ఎప్పుడూ తనే చేయిస్తుంది. కానీ ఇవ్వాళ వంట కూడా! అవునూ ఎవ్వరూ లేరేమిటి?

"అత్తమ్మా! మావయ్యా, ఈయనా, మరిది ఏరీ?'' యాంక్షయిటీగా అడిగింది.

"అయ్యో! తొమ్మిదవుతోంది రాలేదని స్కూల్‌కి ఫోన్‌చేస్తే ఎప్పుడో వెళ్లిపోయారన్నారే తల్లీ. కంగారుపడి అందరూ పరుగులుపెట్టారు. నువ్వు వచ్చావు. అంతే చాలు. వెళ్లి అన్నం తిను. వాళ్ళూ తినలేదు పాపం. వచ్చి చేస్తారులే భోజనాలు. నువ్వు తిని విశ్రాంతి తీసుకో'' అంటూ కూర్చుండిపోయిందావిడ.

ఇల్లంతా సర్దక చికాగ్గా ఉంది.

అన్నీ సర్ది ప్రొద్దున్నకి కూరలు రెడీ చేసుకుని అంతా అయ్యేసరికి పన్నెండయ్యింది.

అంతే తెలుసు సరసుకి.

మూసిన కన్ను తెరవలేదు సరసు. ఈ మూడురోజులు ఒకటే జ్వరం. కలవరింతలు, ఉలికిపాట్లు. తర్వాత రోజు ఆదివారం. అందరూ ఇంట్లోనే ఉన్నారు.

"అయ్యో స్కూలు'' అంటూ లేవబోయింది. కాఫీ ఇచ్చింది తోటికోడలు.

"అక్కా నేను చేస్తున్నానంటే ముందు నుండి అలవాటుపడిపోయాను. అయినా మేం తొమ్మిదిగంటలకు వెళతాం. నీకు ఏడున్నరకే క్లాసులు. రాత్రి ఎనిమిదివరకూ. అదీ నాకు మీరంతా వెనకాల ఉన్నారు. పిల్లల్ని నువ్వు చూస్తావన్న ధీమా నాది. అయినా నేనూ సహాయం చేస్తాను. కానీ నువ్వు జాబ్ మానెయ్యక్కా ఇల్లు అడవిలా అయిపోతుంది'' కళ్లు చెమ్మగిల్లాయి ఆమెకు.

"లేదు రజనీ. ఉద్యోగం సులువు కాదు. ఏదైనా కత్తిమీదసాములాంటిది. ఇల్లు, ఉద్యోగం చూసుకునే ఆడవాళ్లకు దణ్ణం పెట్టాలి. డబ్బుంటే వస్తుంది గానీ ఉద్యోగం కష్టమే''

"ఏదైనా కష్టమే. అందుకే మేమంతా ఒక నిర్ణయానికి వచ్చాం'' గదిలోకి వస్తూ అన్నారు మావగారు.

మంచం మీద నుండి లేచి కూర్చుంది సరసు.

"మీ మావగారు మా కోడలింక రాదు అని చెప్పారంటలే స్కూలుకెళ్లి. నువ్వు వెళ్లక్కర్లేదు'' అత్తగారంది.

"ఇదిగోమ్మా ఇవి నీకు. నా కొడుకుతో మాట్లాడి ఈ నిర్ణయం తీసుకున్నాను'' అంటూ చేతిలో పెట్టారు ఒక కవర్.

"ఏమిటిది మావయ్యా'' అంటూ తీసి చూసింది.

ఏటియం కార్డు, బ్యాంక్ పాస్‌బుక్, మిగిలితే దాచుకోవడానికి పోస్టల్ ఆర్డీ బుక్. నమ్మలేనట్లు చూసింది.

"ఇది నీ సొంతం. నీ గురించి అర్థం చేసుకునే ఎప్పుడో అప్తై చేశాడు అబ్బాయి. నువ్వు ఎవర్నీ అడగద్దు. అడగక్కర్లేదు. నెలనెలా వాడూ, నేనూ అకౌంట్‌లో వేస్తాం. నీ ఇష్టం వచ్చినట్లు ఖర్చుచేసుకో. మేం అడగం. ఇదంతా నీ మంచి కోసమేనమ్మా. నువ్వు అంత కష్టపడద్దు. అవసరం లేదు'' అధికారికంగా చెప్పారు మావగారు. బెత్తం చూపిస్తున్న మాష్టారిలా కనిపించారు సరసుకి.

కళ్లల్లో నీళ్ళు తిరిగాయి "వద్దు మావయ్యా. నేను ముందులానే ఉంటాను''

"వద్దక్కా. తప్పు మాదే. ఇంట్లోనే ఉన్నా సొంతం ఖర్చులుండవా? పని ఉండదా? మాకూ నీ విలువ ఇప్పుడే తెలిసింది''

"ఇంకెప్పుడూ ఖాళీయే అని అనం...'' అంటూ అందరూ చెంపలేసుకున్నారు భర్తతో సహా.

అందరూ వెళ్లిపోయాక సరసు భర్త-

"అయినా పిచ్చీ నే సంపాదించింది నీకూ, పిల్లలకీ కాక ఇంక దేనికీ? నువ్వు నన్ను అడగలేకపోతున్నావు అని అర్థం చేసుకోలేకపోయాను సారీ!'' అంటూ చేతులు పట్టుకున్నాడు.

దేవాలయంలా అనిపించిందా ఇల్లు.

సాయంత్రం అందరూ పార్కుకెళ్లి బయటే భోంచేసి సరదాగా గడిపేశారు.

★ ★ ★

మర్నాడు ఆదిలక్ష్మి కూతురు వచ్చి "ఆంటీ... అమ్మ బజారుకెళ్దాం రమ్మంది'' అంది ఏదో తింటూనే.

"పనీపాటాలేదే మీ అమ్మకి. డబ్బు జాగ్రత్తచేసుకోమను'' అనంది సరసు.

"కార్డు ఉన్నా నువ్వు ఖర్చుపెట్టవటగా అమ్మ అంది'' అంటుండే నవ్వుతూ దాని నోట్లో స్వీట్ కుక్కింది మారు మాట్లాడకుండా సరసు.

★

## సూర్యరశ్మి చేసే మేలు

గర్భిణీలు కాసేపు ఎండలో ఉండడం వల్ల పుట్టబోయే పిల్లలకి మధుమేహం, థైరాయిడ్ సమస్యలు నివారింపబడతాయంటున్నారు బెల్జియంలోని ల్యువేన్ యూనివర్శిటీ శాస్త్రవేత్తలు. గర్భిణీలకి విటమిన్-డి లోపం ఉంటుందని, ఆహారం ద్వారా విటమిన్-డి సూర్యరశ్మి వల్ల పుష్కలంగా లభ్యం అవుతుందని అంటున్నారు. అలాగని మరీ ఎక్కువసేపు ఉండరా



దని లేకపోతే చర్మం దెబ్బతిని స్కిన్ క్యాన్సర్ వస్తుందని హెచ్చరిస్తున్నారు.

## దారిచూపిన గ్రామాలు

చాలాకాలంగా టీవీ మ్యూజిక్ ఛానల్స్‌లోనే కాకుండా విలాసవంతమైన వివాహాల్లో డీజెలు డాన్స్ చేస్తూ పాడడం ఓ ఫ్యాషనైపోయింది. ఇటీవల ఈ సంస్కృతి హర్యానా గ్రామాలకు కూడా ప్రాకింది. అయితే వాటివల్ల అనర్థాలు ఇప్పుడే అందర్కీ తెలిసి వస్తున్నాయి. రాత్రిళ్ళు దద్దరిల్లే మ్యూజిక్ వల్ల కొట్టాల్లోని గేదెలు, ఆవులు నిద్రపోలేక తెల్లారి సరిగ్గా పాలివ్వడం లేదుట. ఇక పెళ్లిళ్లకి వచ్చే యువకులు తెగ తాగేసి మ్యూజిక్‌తో పిచ్చి గెంతులేస్తూ ఆడవాళ్లతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నారుట. ఓ పక్క పంటలు సరిగా పండక రైతులు బాధపడుతుండగా ఇలాంటి అనర్థాల వల్ల సమాజం సర్వనాశనం అవుతోందని ఖాఫ్ కమ్యూనిటీ వారు తమ గ్రామాల్లో ఇక నుంచి ఇలాంటి విలాసవివాహాలు జరపరాదని నిశ్చయించారుట.

-విమలారామం